## పురుడు తరవాత శిశువుతో అత్త వారింటికి వెళ్ళుటకు

శిశువుకు 3 వ నెలగాని, 5 వ నెలగాని, ఆపై 7, 9, 11వ నెలల్లో గాని అత్తవారింటికి వెళ్ళవచ్చును. వర్తమానంలో కొంతమంది నెలలోనే పంపించుచున్నారు. అట్లు చేయుట వలన స్త్రీయొక్క ఆరోగ్యము క్షీణించును. విదియ, తదియ, చవితి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు, సోమ, బుధ, గురు, శని వారములు, అశ్విని , రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాశాడ, శ్రవణం, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములందు తారాబలం, వారశూల, నందాదియోగాములు తప్పక చూడాలి. తారాబలం మాత్రం తల్లికి, శిశువుకు ఇద్దరికీ సరిపోవాలి. శూన్యమాసాలు, గురు, శుక్ర మూడములు పనికిరావు.

sakalapoojalu